

మూలం: మధిర సుబ్బన్నదీక్షితులు

స్వేచ్ఛానుసరణ: పద్మలతాజయరాం

# గుణనిధి కథ

పచ్చని పైరులతో, కామధేనువుల వంటి గోసంపదతో తులతూగుతున్న, గ్రామం గ్రామం కొల్లాపురం. నలువర్ణాలవారూ తమ తమ ధర్మాలను నిర్వహిస్తూ, అశాంతి ఎరుగని సహజీవనం చేసే ఆ చల్లని సీమలో నెలకు మూడు వర్షాలు కురుస్తున్నాయి. కరవంటూ ఎరగని కుటుంబాలున్నాయి. పండితులలో అలరారే ఆ గ్రామంలో వేదవేదాంగాల్లో నిష్ణాతుడైన సంపన్నగృహస్థు యజ్ఞశర్మ. పేరుకు తగినట్లే ఆయన ఎన్నో యజ్ఞయాగాలు చేశాడు. దానధర్మాలు చేశాడు. శ్రోత్రియవిద్వాంసుల్లో ఆయనే ఉత్తముడు అని పేరు పొందాడు. ఆ యజ్ఞఫలమో అన్నట్లు-ఎన్నో ఏళ్ల తర్వాత అగ్నిహోత్రుని ప్రసాదంగా ఆయనకు పుత్రసంతానం కలిగింది.

అపరిమితానందంతో యజ్ఞశర్మ, పుత్రుడికి బారసాల చేసి 'గుణనిధి' అని పేరు పెట్టాడు. పుత్రోత్సాహంతో పేదలకు అన్నదాన-సువర్ణ దానాలు చేశాడు. పుత్రోదయసమయంలో చేయవలసిన పూజాపునస్కారాలన్నీ విధ్యుక్తంగా నిర్వహించాడు. అగ్నిదేవుడి వరప్రసాదమైన ఆ గుణనిధి, అధికతేజోసంపన్నుడై, దినదినప్రవర్ధమానుడౌతున్నాడు. వేదవేదాంగాలను అతి స్వల్పకాలంలో అలవోకగా నేర్చుకుని తండ్రికి తగిన కొడుకని కీర్తి పొందసాగాడు. విజ్ఞాన ప్రభతో వెలిగిపోతున్న గుణనిధికి, కొల్లాపుర గ్రామం అంతా హారతులు పట్టింది. అతని ప్రజ్ఞావిశేషాలు యజ్ఞశర్మకు ఆనందాన్నీ, తృప్తినీ కలిగిస్తున్నాయి. పుత్రోత్సాహం తండ్రికి, తన పుత్రుని జనులందరూ కీర్తించినపుడే కదా కలుగుతుంది!

దినదినప్రవర్ధమానుడవుతున్న గుణనిధి, విద్వత్తులో మార్తాండునిలా వెలిగిపోతున్నాడు. అపరిమితమైన విజ్ఞానదాహం అతన్ని నిరంతర శోధకుణ్ని చేస్తోంది. ఉపనయనమహోత్సవం తర్వాత మరింత జిజ్ఞాసతో విద్యాభ్యాసం చేస్తున్న గుణనిధికి, అనేకవిద్యలు అలవోకగా ఆశ్రయించాయి. బ్రహ్మచర్యవ్రతం అతని పాండిత్యాన్ని ఇనుమడింపజేసింది. కానీ, గుణనిధికి, రానురానూ సంసారవ్యామోహాలూ, ఐహికబంధాలూ తుచ్ఛంగా కనపడసాగాయి, పరమపదమైన మోక్షసముపార్జనకు, సంసారం ఒక పెద్ద ప్రతిబంధకం అనిపించసాగింది.

శుక్లపక్షచంద్రునిలా ఎదుగుతున్న గుణనిధి యుక్తవయస్కుడు అయ్యాడు. అతనికి వివాహం చేసి తన బాధ్యత తీర్చుకోవాలనుకున్నాడు యజ్ఞశర్మ. కుమారుడి అభిప్రాయాన్ని తెలుసుకోమని ధర్మపత్నిని నియోగించాడు.

ఓ చల్లని సాయంత్రం, సంధ్యావందనం అయ్యాక తీరికగా వున్న వేళ చూసి, కుమారుడి వద్దకు చేరింది తల్లి. "నాయనా! నీ వంటి ప్రజ్ఞాశాలిని కన్న నేనెంత అదృష్టవంతురాలినో కదా!"

"కాదమ్మా! అమృతమయివి నువ్వు. నీవంటి తల్లిని పొందగలగడం నా పూర్వజన్మసుకృతం. ఎన్ని జన్మలెత్తినా నీ ఋణం తీర్చుకోలేనమ్మా! ఇది నిజం!" వినయంగా అన్నాడు గుణనిధి.

"నాయనా గుణనిధీ! విద్యార్జన తర్వాత నువ్వు ఇక గృహస్థాశ్రమం స్వీకరించవలసి వుంది. మీ నాన్నగారు తన వంశాన్ని నిలిపే పౌత్రుల్ని చూడాలి అనుకుంటున్నారు. ఈ వయసులో ముద్దులొలికే మనుమలతో నిశ్చింతగా కాలక్షేపం చేయాలన్న కోరికగా వుంది. నీకు ఎటువంటి కన్య కావాలో చెప్పు తండ్రీ!" అతని తలనిమురుతూ ప్రేమగా అంది తల్లి.

"క్షమించు అమ్మా! నేను వివాహం చేసుకోదలుచుకోలేదు" దూరంగా జరిగాడు గుణనిధి.

అదిరిపడింది తల్లి. విద్యావంతుడయ్యాడు అనుకుందే కానీ, కొడుకు విరాగుడు అయ్యాడు

---

వినోదాన్ని, విజ్ఞానంతో మిళితం చేసి కమ్మని కథలుగా కూర్చి, నవరసాలూ మేళవించి, ఆంధ్రవాఙ్మయంలోనే ఓ అపూర్వరత్నంగా భాసిల్లుతున్న 'కాశీమజిలీకథలు' ఇవి. వీటిని బ్రహ్మశ్రీ మధిర సుబ్బన్నదీక్షితకవి రచించారు. ఇందులోని ప్రతి కథా, మృదుమనోహరంగా వుండి, పండితులకూ, పామరులకూ కూడా అమందానందాన్ని కలిగిస్తుంది. శ్రీకృష్ణదేవరాయల వంటి రాజకవుల కథలూ, శంకరాచార్యుల వంటి మహాపురుషుల కథలూ ఇందులో వర్ణితమయ్యాయి. జానపదకథలూ, శృంగారకథలూ, నీతికథలూ, పురాణకథలూ... ఇలా ఒకటేమిటి, ఆంధ్రసాహిత్యంలో అందరూ అభిమానించే అన్ని రకాల కథలూ ఇందులో చోటు చేసుకుంటాయి. సుదీర్ఘప్రయాణమైన కాశీయాత్రలో, అక్కడక్కడా మజిలీలు చేసుకుంటూ నడిచే ఓ యువసన్యాసి-పేరు మణిసిద్ధుడు-తన సహాయకుడైన గోపబాలుడితో మార్గాయాసం తెలియకుండా చెప్పే కథలే ఈ కాశీమజిలీకథలు.

ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక పాఠకులను ఇవి అలరిస్తాయనే మా విశ్వాసం.


ఎడిటర్

---

అనుకోలేదు. "అదేవిటి నాయనా! అదేం నిర్ణయం? వివాహం లేకుండా వంశవృద్ధి ఎలా జరుగుతుంది?" అమాయకంగా అడిగింది.

"అమ్మా! వంశవృద్ధి కోసం హేయమైన సంసారపంకంలో పడి కొట్టుకోమంటావా? దివ్యమైన మోక్షమార్గాన్ని అన్వేషించాల్సిన ఈ జీవితాన్ని భౌతికసుఖాల కోసం వెచ్చించ లేనమ్మా! నన్ను క్షమించు. నేను పెళ్లి మాట తలపెట్టను!" నిశ్చయంగా అన్నాడు గుణనిధి.





### అంత ప్రేమ ఎందుకో?

అందంతో పాటు విశేషప్రతిభ కూడా వున్న నటి ప్రీతి. అయినా నంబర్ వన్ కాదు కదా, నంబర్ టెన్ అయ్యేందుకు కూడా ఏ రకమైన ప్రయత్నమూ చేయదు. 'కల్ హో న హో' చిత్రం షూటింగులు న్యూయార్క్‌లో జరుగుతున్నప్పుడు, ప్రీతీజింటా కాస్త రిజర్వ్‌డ్‌గా వుందని జయాబచ్చన్, ఆమెను ఓ సారి మందలించిందట. కానీ, ముంబయికి తిరిగొచ్చాక ప్రీతి పట్ల జయాబచ్చన్ ప్రవర్తనే మారిపోయిందట పూర్తిగా. ఇదెందుకూ అంటే, సుపుత్రుడు అభిషేక్ బచ్చన్ నటించే 'పాంచ్ పాండవ్'లో ప్రీతిని హీరోయిన్‌గా తీసుకున్నారనిట. 'కల్ హో న హో' తాలూకు మ్యూజిక్ రిలీజ్ ఫంక్షన్‌లో ప్రీతి, జయను కలిసినప్పుడు ఆవిడ, ప్రీతిని చాలా ముద్దుగా చూసుకుందట.

ఎన్నో విధాలుగా చెప్పి చూసింది. ఊహూ, గుణనిధి తన పట్టుదల మీదే ఖండితంగా నిల్చున్నాడు. చేసేది లేక విషయాల్ని భర్తతో నివేదించింది.

యజ్ఞశర్మ పుత్రుణ్ని పిలిపించాడు.

తండ్రికి నమస్కరించి ఎదురుగా నిల్చున్నాడు గుణనిధి.

"వివాహం వద్దన్నావట? ఏమిటి కారణం?"

"నాన్నగారూ! నాకు కొన్ని అనుమానాలున్నాయి. తీరుస్తారా?"

"ఏమిటో అవి?"

"అసలు పెళ్లి ఎందుకు చేసుకోవాలి?"

"అదేమి ప్రశ్న నాయనా? సుఖించడానికి, ఆనందంగా జీవించడానికి! లోకమంతా పొందుతున్న సుఖమే కదా అది? నీకేల విముఖత?"

"అయితే నేను కొంత సాంప్రదాయచర్చ చేస్తాను. నాకు ఈ యజ్ఞోపవీతం ఎందుకు వేసారు?"

"మూడు దారం పోగులూ, సత్త్వరజస్తమో గుణాలకు ప్రతీకలు."

"మరి వివాహసమయంలో రెండవ యజ్ఞోపవీతం వేస్తారెందుకు?"

"ఆ త్రిగుణాలూ కల్గిన మరో దేహభారం కూడా ఆ పురుషునిపై పడుతుంది అని చెప్పడానికి."

"సరే! అసలు వివాహశబ్దానికి ఏవిటి అర్థం?"

"ఎడతెగని బరువును మోయడం అని అర్థం."

"హుఁ! అయితే నాన్నగారూ! సర్వజ్ఞులయ్యుండీ మీరు, నాకు వివాహం చేసుకొమ్మని ఎలా చెప్పగలుగుతున్నారు? తన శరీరానికి కూడని భారాన్ని వదిలించుకోవడానకి గుర్తుగా వేసిన యజ్ఞోపవీతమే బరువై ఉండగా, మళ్లీ రెండోది కూడా భరించ మంటున్నారా? ముక్తిమార్గాన్ని అన్వేషించా ల్సిన ఈ పవిత్రదేహాన్ని కామాది తుచ్ఛవాంఛల కోసం, ధనార్జన కోసం విని యోగించమంటున్నారా? సంసారం అనే సముద్రంలో భార్యాబిడ్డలు జలగలు. నిత్యం సమస్యలతో, కలతలతో నిండిపోయిన గృహస్థాశ్రమంలో ఉండి జ్ఞానసముపార్జన చేయడం అనేది పూర్తిగా అసంభవం!"

"అలా అనద్దు గుణనిధీ! ఇది లోకవిధి. గృహస్థాశ్రమం అన్ని ఆశ్రమాలలోకీ ఉత్తమమైనది అని శాస్త్రాలు ఘోషిస్తున్నాయి."

"కావచ్చు. కానీ నేను జనక మహారాజు వంటి జ్ఞానిని కాదు, సంసారభారాన్ని నిర్వహిస్తూనే యోగిలా బ్రతికేందుకు! నన్ను క్షమించండి. నేను పెళ్లి చేసుకోను."

మరో మాట లేకుండా వెళ్లిపోయాడు. గుణనిధి.

క్రుంగిపోయాడు యజ్ఞశర్మ. అపరకర్మలు నిర్వహించడానికి పౌత్రులు లేకపోతే ఎలా? -అన్న బాధ ఆయనను పీడించసాగింది.

తండ్రి బాధను అర్థం చేసుకున్నా, మాయను జయించాలన్న ధృఢసంకల్పంతో వున్న గుణనిధి, ఏ మాత్రం పట్టు సడలించలేదు.

మానసికంగా క్రుంగిపోయిన తండ్రి నయానా, భయానా నచ్చచెప్పి, ఇతరులతో చెప్పించీ, విఫలమయ్యాడు. కులాభివృద్ధి కలుగదే-అన్న చింతతో, తొందరలోనే కన్నుమూశాడు. మహాపతివ్రత అయిన గుణనిధి తల్లి, తను కూడా భర్త చితిలోనే సహగమనం చేసింది.

తలిదండ్రులు ఇద్దరూ ఏకకాలంలో ఈ లోకం నుండి నిష్క్రమించినా, ఆ బాధను తట్టుకున్నాడు గుణనిధి, మానసికంగా విరాగి కాబట్టి.

తమ కనుల ముందరే అనేకులు మరణిస్తున్నా, తాము మాత్రం శాశ్వతం అని భావిస్తూ, సూర్యోదయా స్తమయాలతో క్షీణించే ఆయుష్షును గురించి ఆలోచించకుండా, లౌకిక సుఖభోగాల కోసం తాపత్రయ పడుతున్న జనులను చూసి ఆశ్చర్యపోయేవాడు గుణనిధి. తత్త్వజ్ఞానవిశేషాలు తెలుసుకోవాలి అన్న కుతూహలంతో తగిన గురువు కోసం అన్వేషించసాగాడు.

ఒకనాటి సాయంత్రం ఊరి కోవెలలో వేంచేసి ఉన్న ఒక సిద్ధుణ్ని చూశాడు గుణనిధి. ఒంటి నిండా విభూతితో, దివ్యతేజస్సుతో రెండో శివుడిలాగా వున్నాడాయన. తన ప్రయత్నం ఫలించింది అనుకున్నాడు గుణనిధి. దగ్గరగా వెళ్లి నమస్కరించాడు.

సిద్ధుడికి కూడా గుణనిధి పట్ల అనురాగం కలిగింది. శిష్యవాత్సల్యం కలిగింది. పది రోజుల పాటు స్తోత్రపాఠాలతో, తత్త్వశాస్త్ర చర్చలతో కాలం గడిపిన తర్వాత సిద్ధుడు గుణనిధిని, "నాయనా! పది రోజుల నుంచీ విసుగు లేకుండా నా వద్దకు వస్తున్నావే? నీ అభిలాష ఏమిటి? ఏమి కోరి నాకు శుశ్రూషలు చేస్తున్నావు?" అని అడిగాడు.

"స్వామీ! నా తలిదండ్రులు స్వర్గస్థులయ్యారు. నాకు ఎవ్వరూ లేరు. ఏ బంధాలూ లేవు. ఐహికబంధాల్లో చిక్కుకుని, మోహ పారవశ్యంలో మునిగి, జీవితం కొనసాగించటం నాకు ఇష్టం లేదు. సన్న్యసించి జీవిత పరమార్థం తెలుసుకునే మార్గంలో పయనించడానికి తగిన మార్గదర్శనం చేసి పుణ్యం కట్టుకోండి. నా పూర్వజన్మపుణ్యం వల్లనే మీ దర్శనభాగ్యం లభించింది. నన్ను కటాక్షించండి!" అంటూ సాష్టాంగనమస్కారం చేశాడు గుణనిధి.

అతి చిన్న వయసులోనే ఆత్మజ్ఞానాన్ని కోరుతున్న గుణనిధి పట్ల, ఆయనకు విశ్వాసం కలిగింది. అతన్ని లేవనెత్తి అక్కున చేర్చుకున్నాడు.

"గుణనిధీ! నీవు సాధారణుడివి కాదు. కారణజన్ముడివి. నీకు నా ఉపదేశంతో కానీ, శిష్యరికంతో కానీ ఏ అవసరమూ లేదు. ఇది వరకే నీవు మనస్సన్న్యాసిత్వాన్ని వరించావు.

ఇక మంత్రోపదేశంతో సన్యాసివి అయిత భూకైలాసం అన్న పేరు పొందిన కాశికి, ఒక సహాయకుణ్ని తీసుకుని వెళ్లి, ఆ విశ్వేశ్వరుని సందర్శించు. నీవు ముక్తుడవు అవుతావు. జన్మ చరితార్థం అవుతుంది. ఇదిగో! ఈ మణిని జాగ్రత్త పరుచుకో! దీన్ని పూజించి, కళ్లు మూసుకుని ధ్యానించగానే భూత భవిష్యవర్తమానాలన్నీ నీకు కళ్లకు కట్టినట్లు కనబడతాయి. ఆయా కథలన్నీ నీకు కరతలామలకాలు అవుతాయి. వెళ్లిరా, నాయనా!" అంటూ, మణిని గుణనిధికి అందించి దీవించాడు సిద్ధుడు.

సంతృప్తి, ఆనందం పెల్లుబుకగా, ఆనంద బాష్పాలతో అభిషేకించాడు గుణనిధి, సిద్ధుడిని.

"నాయనా, నిన్నీ రోజు నుంచి 'మణి సిద్ధుడు' అని పిలుస్తారు. వెళ్లిరా నాయనా. శుభమస్తు" ఆశీర్వదించాడు.

ఏ మాత్రం జాగు చేయకుండా అతి త్వరలోనే గోవిందతీర్థయతీంద్రులనే మునీంద్రుని వద్ద సన్యాసం స్వీకరించి, కాషాయాంబరాలు ధరించి, 'మణిసిద్ధ యతీంద్రులు' అనే నామధేయాన్ని కూడా స్వీకరించాడు. తదుపరి కార్యక్రమం కాశీయాత్ర. కానీ, గురూపదేశం ప్రకారం, తప్పనిసరిగా ఒక సహాయకుణ్ని వెంట తీసుకునే వెళ్లాలి. అది అంత తేలికగా జరిగేటట్లు తోచలేదు, మణిసిద్ధుడికి. మిత్రులను కలిసి తనతో యాత్రకు రమ్మని అడిగాడు.

"ఏమి వేదాంతమయ్యా నీది? పెళ్లి చేసుకోనని భీష్మించుకు కూర్చుని, తల్లిదండ్రులకు మనఃక్షోభ కల్గించి, వారిని పరలోకయాత్రకి పంపావు. ఇపుడు ఈ దుస్సహమైన యాత్రతో మమ్మల్ని కూడా కైలాసానికి పంపుతావా ఏం? నేను రాను!" నిర్మొహమాటంగా అన్నాడు ఒక మిత్రుడు.

"కాశికి పోవటం కన్న కాటికి పోవటం మేలని నీవు వినలేదా! అదీ కాక, దివ్యజ్ఞాన సంపన్నుడవైన నీకు, కాశీయాత్ర వల్ల ఒరిగే అధికజ్ఞానం ఏముంటుంది? ఎందుకు వచ్చిన ప్రయాస? నీవు కూడా ఈ యాత్ర మానుకోవయ్యా!" సలహా ఇచ్చాడు మరొకడు.

విసిగిపోయాడు మణిసిద్ధుడు. అత్యంతప్రభావసంపన్నమూ, పాపవినాశినీ, అయిన కాశికి రాము అంటున్న ఈ అజ్ఞానులను ఎలా సమాధానపరచడం? సకల కల్మషాల్నీ దూరం చేసే గంగాదేవీ. మోక్షలక్ష్మిని ప్రసాదించే మణికర్ణికాఘట్టమూ, సాక్షాత్తూ పార్వతీదేవి అన్నపూర్ణగా వెలసి కోర్కెలు తీరుస్తున్న క్షేత్రసందర్శనభాగ్యం పొందని వీళ్ల జన్మ లెందుకు? సంసారతాపత్రయంతో ఈ జనులెంత లోభంలో పడుతున్నారు!- అనుకుంటూ విచారిస్తూనే, మరొక మిత్రుని దగ్గరకు వెళ్లి అడిగాడు మణిసిద్ధుడు.

"స్వామీ! మీరు చెప్పిన కాశీవైభవం నేను కాదనను. కానీ నా మాటలు కూడా వినండి. కొన్నాళ్ల క్రితం మా తాతగారు నాకు చెప్పిన అనుభవం వినండి. ఆయన తన సహచరులతో కలిసి కాశీయాత్ర ఉత్సాహంతో, తిండి పదార్థాలూ, కావలసిన బట్టలూ, మొదలైన సరంజామాతో 'హరోంహర' అంటూ బయల్దేరారట. అక్కడక్కడా మజిలీలు చేసుకుంటూ, వండుకుని తింటూ, ఆయాసపడుతూ, అడవుల్లో పడి నడుస్తూ పోతూ ఉండగా, విపరీతమైన గాలివాన వచ్చిందట. ఆ కుంభవృష్టిలో ఏ దారీ కానక పరుగులెత్తుతూ వుండగా, కొద్దిసేపటి తర్వాత వాన తగ్గిందట. చలితో వణుకుతూ, తడిసిన సామాను మోసుకుంటూ నడుస్తూ వుంటే, బందిపోటు దొంగలు ఎదురై, దొరికినవారిని దొరికినట్లు కర్రలతో, కత్తులతో హింసించి నిలువు దోపిడీ చేసి కట్టుబట్టలతో వదిలిపెట్టి వెళ్లారట. ఈ ప్రయాసలను భరిస్తూ కూడా ఇంకా కాశి మీద మమకారం వదలని మా తాతగారూ, ఆయన సహచరులూ, ఎలాగో ఓ వూరు చేరి, అర్ధరాత్రి పూట ఓ సత్రంలో దిగి, వారినీ, వారినీ బతిమిలాడి వంట సామగ్రి తెచ్చుకుని, వండుకుని తిని నిద్రించారట.

"అతిప్రయాస, అకాలభోజనం, స్థానమార్పు మొదలైన కారణాల వలన వారిలో కొందరికి అతిసారవ్యాధి సోకిందట. అది అంటువ్యాధి కనుక అక్కడ వుండవీల్లేదని బయటకు నెట్టివేయడంతో, సత్రం నుంచి తమ మకాం దగ్గరలో వున్న ఒక మసీదులోకి మార్చారట. కానీ, ఈ రోగిష్టుల గురించి తెలియడంతో, తురకలూ, వీరిని కొట్టి తరిమివేశారట. ఓరి దేవా! ఎంతపని అయిందిరా?-అనుకుంటూ అందరూ దగ్గరలో ఉన్న ఓ నది ఒడ్డుకు చేరి అతిసారరోగపీడితుల దుర్గంధభూయిష్ఠమైన వస్త్రాలను ఆ నీటితో వుతికేసరికి, వారిని అధికారులు, ప్రభుసమ్ముఖానికి తీసుకుపోయి శిక్షలు విధించారట. ఇన్ని కష్టాలు కోర్చి కూడా, కొందరు కాశీప్రయాణం కొనసాగించాలని కోరుకొని సాగిపోయారట. మా తాతగారు మాత్రం ఇంటి ముఖం పట్టి ఆ తర్వాత ఆరు నెలల పాటు మంచం పట్టారట. కాశికి పోయిన పది మందిలో ఎనిమిదిమంది మార్గమధ్యంలోనే మరణిస్తే, కేవలం ఇద్దరు మాత్రం చావు తప్పి కన్ను లొట్టబోయినట్లు శల్యావశిష్టులై ఇల్లు చేరారట! అయ్యో! విన్నారు కదా, కాశీయాత్ర వైభవం? ఇన్ని ఇక్కట్లు పడి కాశికి పోక పోతేనేం? మన మానసం పునీతమైనదైతే, అదే కైలాసం. అదే కాశి. దయ వుంచి, మీరు కూడా కాశీయాత్ర మానుకోండి. ఈ ఊరిలోనే ఉండి జ్ఞానోపదేశాలు చేయండి" చెప్పాడు ఆ మిత్రుడు.

మణిసిద్ధుడికి, ఇక ఈ ఊరిలో ఆ ప్రయత్నం చేయడం నిష్ఫలమనిపించింది. పొరుగూళ్లలో ప్రయత్నించసాగాడు. ఎక్కడ అడిగినా, ఎవర్ని అడిగినా, అందరూ కాశీయాత్ర అనగానే వణికి పోతున్నారు.

విసిగిపోయాడు. ఒక్కడే ఊళ్లన్నీ తిరగసాగాడు.

ఒకరోజు....

(సశేషం)

## కొడుకే లోకం!

అయిపోయింది మాధురీనేనేకు. ఏడు నెలల కొడుకు ఆరిన్ కోసం తన ఇంటిని ఓ టాయ్ హౌస్‌గా మార్చిందట మాధురి. "ప్రస్తుతం పెరిగిన బరువును తగ్గించుకునే ప్రయత్నంలో సీరియస్‌గా వున్నాను. మళ్లీ చిత్రాల్లో చేయాలి కదా!" అంటున్న మాధురి, భర్తతో కలిసి చేస్తున్న పనేమిటంటే, కొడుక్కు మాతృభాషైన మరాఠీ నేర్పించటం. ఇంట్లో రెండు పిల్లులున్నాయట. కొడుకు పలికే తొలి మాట మరాఠీది కాక, 'మ్యావ్' అనేది కాకూడదనేది మాధురి కోరికట. సదరు సుపుత్రుడు 'మామా, బాబా' అనే మాటలు నేర్చాట్ట.

